## క్లుప్తంగా

### మల్లేశ్వరస్వామి సేవలో..

• పలమనేరు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దంపతులు



మల్లేశ్వరస్వామిని దర్శించుకుంటున్న పలమనేరు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భరత్ దంపతులు

గుడుపల్లె: మల్లప్ప కొండపై ఉన్న శ్రీ స్వర్ణగిరి మల్లేశ్వరస్వామిని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనిగౌడ, చిత్తూరు ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ సతీమణి దుర్గ తమ కుటుంబ సభ్యులతో సోమవారం దర్శించుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో వారిని స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రశాంత వాతావరణంతో ఉన్న స్వర్ణగిరి మల్లేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు చెప్పారు. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సర్పంచ్ అమరనాథ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### జాబ్ మేళాలో 112 మందికి ఉద్యోగాలు



ఎంపికైన విద్యార్థికి ఆఫర్ లెటర్‌ను అందజేస్తున్న ప్రిన్సిపల్, కంపెనీ ప్రతినిధులు

శాంతిపురం: అబకలదొడ్డి వద్ద ఉన్న ప్రభుత్వ ఐటీఐలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో మొత్తం 112 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ జి.నగేష్ తెలిపారు. రెండవ సంవత్సరం చదువుతున్న చేస్తున్న 130 మందితో పాటు మరో 18 మంది శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని చెప్పారు. శ్రీసిటీలోని హెవెల్స్ పరిశ్రమకు 20 మంది, బ్రేక్స్ ఇండియా సంస్థకు 20 మంది, మరో 30 మంది బెంగళూరులోని ఆంపెనల్ ఇండస్ట్రీస్‌కు, 27 మంది నాయుడుపేటలోని గ్రీన్‌టెక్ కంపెనీకి, 15 మంది చెన్నై అమరరాజా బ్యాటరీస్ సంస్థలో ఉద్యోగాలు పొందారని వివరించారు.ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు.

### వైభవంగా పుష్పపల్లకి సేవ

గుడుపల్లె: మండలంలో ఒంటిపల్లె గ్రామ సమీపంలోని ప్రసన్న శ్రీ రాళ్ల గంగమాంబ ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం పుష్పపల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో రంగు రంగుల పుష్పాలతో పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారిని పట్టు వస్త్రాలతో ముస్తాబు చేసి, ప్రత్యేక అలంకరణ చేసి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చారు. మంగళవాయిద్యాల హోరు, బాణసంచా మోత నడుమ నడుమ పుష్పపల్లకిలో ఆలయం చుట్టూ విహరించారు. భక్తుల వినోదం కోసం ఆలయ ఆవరణంలో తమిళనాడు నుంచి నయ్యాండి డ్యాన్సులు ప్రదర్శించారు.

### మే 20న గంగమ్మ జాతర

• పండుగ తేదీలను ఖరారు చేసిన పెద్దలు



గంగజాతర నిర్వహణపై సమావేశమైన పెద్దలు



అమ్మవారు

పలమనేరు: పట్టణంలో ఏటా వచ్చే నెల 13న నిర్వహించే గంగమ్మ జాతర ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యాయం మే 20న నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు. ఆలయంలో సోమవారం పట్టణంలోని మేధావులు, కుల సంఘ నేతలు, వేదపండితులు, సీనియర్ సిటిజన్లతో సమావేశం నిర్వహించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. దీంతో మే 6న గంగమ్మచాటు, 20న గంగమ్మ శిరస్సు ఊరేగింపు, 21న అమ్మవారి నిజరూప దర్శనం, మే 22న అమ్మవారి జలధితో జాతర ముగుస్తుంది.

### పలమనేరు బరిలో 14 మంది అభ్యర్థులు

పలమనేరు: పలమనేరు నియోజకవర్గ సాధారణ ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. బరిలో ఉన్న 14మందిలో ఎవరూ నామినేషన్లను ఉపసంహరించుకోకపోవడంతో వారంతా ఎన్నికల క్షేత్రంలో నిలిచినట్టు ఆర్వో మనోజ్‌రెడ్డి తెలిపారు. వెఎస్సార్‌సీపీ నుంచి ఎన్.వెంకటేగౌడ, టీడీపీ నుంచి ఎన్ అమరనాథ రెడ్డి, కాంగ్రెస్ నుంచి శివశంకర్ ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులుగా ఉన్నారు. మిగిలిన వారిలో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

**కుప్పం బరిలో 13 మంది..**

కుప్పం: నామినేషన్లు ఉపసంహరణ అనంతరం 13 అభ్యర్థులు బరిలో నిలిచారు. సోమవారం ఉదయం ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా పద్మిని, స్వతంత్ర అభ్యర్థి రామచంద్రప్ప తమ నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. దీంతో 13 మంది బరిలో నిలిచారు.

---

బాబు ఇంతేనప్పా!

# ఇచ్చిన హామీలే మళ్లీ ఇస్తాడు!



| 2004 నుంచి 2014 వరకులో కుప్పం ప్రత్యేక మేనిఫెస్టో | |
|---|---|
| | 1.కుప్పంను సింగపూర్ తరహాలో అభివృద్ధి |
| | 2.పారిశ్రామిక వాడగా కుప్పం |
| | 3.విద్యాకేంద్రంగా కుప్పంను తీర్చిదిద్దుతాం |
| | 4.హార్టికల్చర్ హబ్‌గా కుప్పం |
| | 5. ద్రవిడ వర్సిటీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు |
| | 6.చెన్నై, బెంగళూరు నగరాల మధ్యన కుప్పాన్ని ఐటీ కేంద్రంగా మారుస్తాం |
| | 7.పంటల ఎగుమతికి ఎయిర్‌పోర్టు నిర్మిస్తాం |
| | 8.పాడిపరిశ్రమను అభివృద్ధి చేస్తాం |
| | 9.కుప్పంలో విజన్ 2020 |
| | 10.పట్టు పరిశ్రమశాఖలో కుప్పం మోడల్ తీర్చుద్దితాం |
| | 11. డ్రిప్ ఇరిగేషన్ |

| 2024 కుప్పం ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టో సాధ్యమేనా? | |
|---|---|
| | 1.కుప్పంను మోడల్‌గా తీర్చిదిద్దుతాం.. పట్టణంలో అండర్ డ్రైనేజ్, రింగ్ రోడ్డు నిర్మాణం |
| | 2.ప్రతి ఇంటికి నీటి కనెక్షన్ |
| | 3. బెంగళూరు నుంచి కుప్పంకు 4 లేన్ల హైవే రోడ్డు, అలాగే కోలారు నుంచి కుప్పంకు హైవే |
| | 4.ఎయిర్ పోర్టు నిర్మిస్తాం |
| | 5. ప్రతి మండల కేంద్రంలో వర్కు స్టేషన్లు, ఆటోమెబైల్ హబ్‌గా కుప్పం మారుస్తాం |
| | 6.కుప్పం ఇండస్ట్రియల్ కారిడర్‌గా అభివృద్ధి చేస్తాం |
| | 7. మల్లానూరు, రాళ్లబూదుగురు మండల కేంద్రాలుగా మారుస్తాం |
| | 8. ద్రవిడ వర్సిటీ అనుసంధానంగా జిల్లా వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిర్మిస్తాం |

ఎన్నికలు వస్తే బాబు జిమ్మిక్కులు మామూలుగా ఉండవు. కుప్పం అభివృద్ధి పేరిట ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేస్తానని 20 ఏళ్ల క్రితం చెప్పిందే మళ్లీ..మళ్లీ వాటినే ప్రతి ఎన్నికల్లో వల్లె వేయడం ఆయన ప్రత్యేకత. కుప్పాన్ని సింగపూర్ చేస్తా..పారిశ్రామికవాడగా తీర్చిదిద్దుతా..ఐటీ హబ్‌గా, విజ్ఞాన కేంద్రంగా చేస్తాం..విమానాశ్రయం నిర్మిస్తాం..ఇలా ఒకటా రెండా? బాబు హామీల లిస్ట్ చూస్తే కళ్లు బైర్లు కమ్మకమానవు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకుండా ఇంకెన్నాళ్లు మోసం చేస్తావు బాబూ? అని కుప్పం ప్రజానీకం ప్రశ్నిస్తోంది...ఇప్పుడు 2024 కుప్పం ప్రత్యేక మేనిఫెస్టో అంటూ మళ్లీ చెవిలో పూలు పెడుతున్నావ్ అని సెటైర్లు వేస్తున్నారు.

• కుప్పంకు ప్రత్యేక మేనిఫెస్టో!
• 20 ఏళ్లుగా పాత హామీలే వల్లెవేత
• 2024 మేనిఫెస్టోలో మరెన్ని చెవిలో పూలు పెడతారోనని జనం విసుర్లు

కుప్పం: 2004లో ఎన్నికల సమయంలో కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఆ ఎన్నికల ప్రచారానికి తొలిసారి కుప్పం వచ్చిన లోకేష్ అయితే కుప్పంను సింగపూర్ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అప్పటి ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలైంది. ఇక 2009, 2014 ఎన్నికల్లోనూ మళ్లీ కుప్పం ప్రత్యేక మేనిఫెస్టో పేరిట పాత హామీలే వల్లె వేశారు. పదేళ్లుగా అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్నాం..అధికారంలోకి రాగానే కుప్పం దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం అన్ని డాబుగా బాబు అప్పట్లో ప్రకటించారు.

**నెరవేర్చిన పాపాన పోలేదు**

2004 నుంచి 2014 వరకు జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్కటే కుప్పం ప్రత్యేక మేనిఫెస్టో. 2014 అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. పాడిందే పాటరా..పాచిపళ్ల దాసరీ అన్నట్టు..20 ఏళ్లగా పారిశ్రామికవాడ, ఇండస్ట్రియల్ కారిడార్ హామీని ఇస్తూనే ఉన్నారు! ప్రైవేట్ రంగంలో ఒక మెడికల్ కళాశాల, ఒక్క ఇంజినీరింగ్ కళాశాల తీసుకొచ్చారు. పీఈఎస్ మెడికల్ కళాశాలను చంద్రబాబు, బెంగళూరుకు చెందిన తన సామాజిక వర్గానికి చెందిన దొరస్వామి నాయుడు భాగస్వామ్యంతో నిర్మించారు. ప్రభుత్వ మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు వినతులిచ్చినా బుట్టదాఖలు చేశారు. 2005 చంద్రబాబు కుప్పం పర్యటనలో ఎంఎఫ్‌సీ కళాశాల విద్యార్థులు డిగ్రీ కళాశాల నిర్మించాలని విజ్ఞప్తి చేస్తే- 'డిగ్రీలు కాదు..టెక్నాలజీ కోర్సు చదవండి' అంటూ వారిపై మండిపడ్డారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి డిగ్రీ కళాశాల, ఐటీఐ కళాశాల మంజూరు చేశారు. కుప్పంను ఐటీ అభివృద్ధి, పాడి పరిశ్రమ, విమానాశ్రయ నిర్మాణం, పట్టుపరిశ్రమ అభివృద్ధి.. ఇలా 20 ఏళ్లుగా హామీలతో జనాన్ని బురిడీ కొట్టిస్తూనే ఉన్నారు.. దటీజ్ బాబు..!

**2024 హామీలు చూడర 'బాబూ'**

గత నెల కుప్పం పర్యటనకు వచ్చిన చంద్రబాబు మరోసారి పాత హామీలనే కొత్తగా వల్లించారు. టీడీపీని గెలిపిస్తే బెంగళూరులోని సజ్జాపురం నుంచి కుప్పంకు 4 వే హైవే బైపాస్ వేస్తామని ప్రకటించారు. ఈ రోడ్డును కర్ణాటకలో ప్రారంభించి తమిళనాడు రాష్ట్రానికి చెందిన వేపనపల్లె అటవీ ప్రాంతం మీదుగా కుప్పానికి 150 కిలోమీటర్లు హైవే వేయాలి. ఇది సాధ్యం కాదని అందరికీ తెలుసు. అలాగే, కర్ణాటకలోని కోలారు నుంచి కుప్పం 4 లేన్ల హైవే హామీ కూడా సేమ్ టు సేమ్. దీంతో పాటు ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ కారిడార్ హామీలు మగ్గుతూ...నే ఉన్నాయి. మళ్లీ అవే హామీలు ఈ ఎన్నికల్లో కుప్పం మేనిఫెస్టోలో పునరావృతమయ్యాయి. ప్రతి మండలంలో ఆటోమొబైల్ కేంద్రం, వర్కుస్టేషన్లు ఏర్పాటు.. ఇలా ఆచరణ సాధ్యం కాని హామీలే తప్పితే నమ్మించేవి ఒక్కటీ లేవని, బాబు ఎప్పుడూ ఇంతేనప్పా! అని కుప్పం ప్రజలు నిట్టూరుస్తున్నారు.

---

**బాబును నమ్మే పరిస్థితి లేదు**



ఏళ్ల కాలంగా చంద్రబాబు ఇచ్చిన హామీలే ఇస్తూ జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారు. జనం ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదు. సజ్జాపురం నుంచి నాలుగు లేన్ల హైవే కుప్పానికి వేస్తారంట..ఈ హామీ వింటే నవ్వాలో ఏడవాలో మాకే తెలియదు. మూడు రాష్ట్రాలను కలుపుకుని హైవే వేస్తామని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడు. ఆయన కుప్పంకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీలు నెరవేర్చిన పాపానపోలేదు. రాజకీయ లబ్ధి కోసమే చెప్పిందే..మళ్లీ..మళ్లీ చెప్పి జనాల చెవులో హామీల పూలు పెడుతున్నాడు. ఇప్పుడాయన మాటలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదు.
–సుబ్బప్ప, గుత్తార్లపల్లె, గుడుపల్లె మండలం

**వరాలు కాదు...నరకం**



చంద్రబాబు కుప్పం ప్రజలకు వరాల జల్లు కురిపించడం కాదు..నరకం చూపిస్తున్నారు. అధికారం కోసం ఇస్తానుసారంగా హామీలు ఇచ్చి 2014 మేనిఫెస్టోను గుర్తు చేస్తున్నారు. ఆయను 600 హామీలు ఇచ్చి జనంను మోసం చేశారు. అలాగే కుప్పం ప్రజలను ఏళ్ల తరబడీ వంచిస్తూనే ఉన్నారు. ఈయన చెప్పడం తప్పితే చేసేవాడు కాదని ప్రజలకు అర్థమైంది.
–కృష్ణమూర్తి , నలప్పరెడ్డూరు, శాంతిపురం మండలం

**రాజకీయాల కోసం ప్రజలను మోసం**



రాజకీయ లబ్ధి కోసం ప్రజలను దగా చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు. గతంలో వ్యవసాయోత్పత్తులను ఇక్కడి నుంచే నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎయిర్ పోర్టు నిర్మిస్తామని రైతులను ఊరించారు. దీంతో ఎయిర్‌పోర్టు కోసం భూములు ఇచ్చిన రైతులు చివరకు నష్టపోయారు. కుప్పం ప్రజలను 35 ఏళ్లుగా మోసం చేస్తున్నోడు.. ఇప్పుడు అదే మాదిరిగా చేస్తున్నాడు. ఇప్పుడు జనం ఆలోచిస్తున్నారు. ఆయన మాటలు నమ్మే పరిస్థితిలో లేరు.
–శ్రీనివాసులు, నల్లప్పరెడ్డూరు, శాంతిపురం

**చంద్రబాబును నమ్మరు**



చంద్రబాబు చెప్పే మాటలు జనాలు నమ్మడం లేదు. రాతి కార్మికులు అధికంగా ఉన్నా కుప్పంలో 35 ఏళ్లుగా వాళ్లకు ఆయన చేసిందేమీ లేదు. హామీలు ఇచ్చి అధికారం వస్తే కుప్పం వైపు తిరిగి చూడరు. హామీలనూ నెరవేర్చరు. ఇక్కడ ఉన్న టీడీపీ నాయకులు జనం గోడు పట్టించుకోరు. గ్రామాల్లో మహిళలు కూడా చంద్రబాబు తప్పుడు హామీల గురించి తెలుసుకున్నారు. వాళ్లు కూడా బాబు మాటలు నమ్మరు.
–మురుగేష్, గుత్తార్లపల్లె, కుప్పం

---

# వైఎస్సార్ సీపీని గెలిపిస్తే అందరి విజయం



సమావేశంలో మాట్లాడుతున్న భరత్



హాజరైన బూత్ కన్వీనర్లు తదితరులు

• బాబుకు ఓటమి తప్పదని భావిస్తున్న ప్రజలు
• కలసికట్టుగా పనిచేస్తే గెలుపు మనదే
• వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్

కుప్పం: ''వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి కుప్పం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరి కృషి ఎంతో ఉంది...ఇక ఉన్న పదిరోజులే మనకు కీలకం..అందరూ కలసికట్టుగా పనిచేయండి..వైఎస్సార్ సీపీని గెలిపిస్తే ఇది అందరి విజయం అవుతుంది..'' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ రాఘవ జయేంద్ర భరత్ పార్టీ శ్రేణులకు మరోసారి మార్గదర్శనం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మండలాలు, మున్సిపాలిటీ బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్‌చార్జులకు సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. 1వ తేదీ నుంచి ప్రతి ఒక్కరూ ప్రచారాలు హోరెత్తించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇస్తే.. చెప్పిందే చేస్తాడు..చేసేదే చెబుతాడు..అనే నినాదంతో ప్రచారాలు ముమ్మరం చేయాలని ఆయన కోరారు. ప్రతి కుటుంబానికి చేకూరిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేయాలని సూచించారు. పదేళ్లుగా కష్టపడింది ఒక ఎత్తు..ఈ పది రోజులు పనిచేసేదే కీలకమని, నాయకులు, కార్యకర్తలు అనే తేడా లేకుండా అందరూ పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈసారి చంద్రబాబుకు ఓటమి తప్పదని ప్రజలు కూడా నమ్ముతున్నారని, ఆ నమ్మకానికి వైఎస్సార్‌సీపీకి గెలుపు వైపు బాటలు వేసేలా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ మాట్లాడుతూ, నామినేషన్ రోజున స్వచ్ఛందంగా తరలి వచ్చిన జనంతో వైఎస్సార్ సీపీ విజయం ఖాయం అయిందని, మే 13న పోలింగ్ రోజు వరకు కసిగా పనిచేసి మన లక్ష్యం సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, మండల కన్వీనర్లు మురుగేష్, రామకృష్ణ, ఎంపీపీలు అశ్విని, వరలక్ష్మి, జెడ్పీటీసీలు శరవణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## • రథోత్సవం



శాంతిపురం: మండలంలోని కెనమాకులపల్లెలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు రథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీదేవి, భూదేవి సమేతుడైన లక్ష్మీనారాయణుడు దర్శనమిచ్చారు. ఆగమ శాస్త్రబద్ధంగా ఆలయంలో పూజల అనంతరం రథోత్సవం నిర్వహించారు. స్వామి వారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. గ్రామస్తులు భక్తులకు అన్నప్రసాదాలు, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్‌జె భరత్, ఆయన సతీమణి దుర్గ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

### సామాజిక పింఛన్ల నగదు వారి ఖాతాల్లోకే

పలమనేరు: ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు ఈ నెల సామాజిక పింఛన్ల నగదు లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్టు పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మే 1 నుంచి 5వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఆధార్ లింక్ కానివారు, ఇంటికే పరిమితమైన వారికి మాత్రం ఆయా సచివాలయాల సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛను సొమ్మును అందజేస్తారని, పింఛనుదారులు పింఛన్ల కోసం సచివాలయాలకు రావాల్సిన అవసరం లేదని చెప్పారు.

# భరత్ గెలుపు కోసం విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సతీమణి దుర్గ, సోదరుడు శరత్



ప్రచారం చేస్తున్న మైనారిటీ నేతలు

రామకుప్పం: వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి దుర్గ, భరత్ సోదరుడు శరత్ మండలంలో జోరుగా ప్రచారం చేశారు. అలాగే పార్టీ నియోజకవర్గ మైనారిటీ కన్వీనర్ బరకతుల్లా, మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో గొరివిమాకులపల్లి, చెల్దిగానిపల్లెలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అమలు చేయడానికి సాధ్యమైన హామీలను మాత్రమే సీఎం వైఎస్ జగన్ ప్రకటించారని, మేనిఫెస్టో కరపత్రాలతో అవగాహన కల్పించారు. చంద్రబాబు ఆచరణ సాధ్యం కాని హామీలను నమ్మరాదని, టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని మైనారిటీ నేతలు ముస్లిం కుటుంబాలకు చెప్పారు. కూటమికి ఓటు వేస్తే మైనారిటీలకు కలిగే నష్టాన్ని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజా, అశోక్ రెడ్డి, మైనారిటీ నేతలు నయాజ్, లాయర్ తస్లీద్, ఏజస్, ఘని, తాజ్, సాబ్‌జాన్ సాబ్, సిరాజ్, షేకా పాల్గొన్నారు.

# జగనన్న సీఎంగా ఉంటేనే పథకాల కొనసాగింపు



ఓటర్లను అభ్యర్థిస్తున్న పావనీగౌడ, నాయకులు



ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మి, నాగరాజు

• ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ

వి.కోట: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ సీపీకి మరోసారి అధికారం కట్టబెట్టాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ కోరారు. సోమవారం మండలంలోని కృష్ణాపురం పంచాయతీలోని కొడగల్లు, మోట్లపల్లె, వెంకటేపల్లె, కృష్ణాపురంలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. తన భర్తను ఎమ్మెల్యేగా, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కరపత్రాలతో అభ్యర్థించారు. తన భర్త ఎమ్మెల్యేగా గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరించారు. టీడీపీ పాలనతో పోల్చితే వైఎస్సార్ సీపీ పాలనలోనే ఎంతో అభివృద్ధి చేశారని ప్రజలు కూడా గుర్తిస్తున్నారని, అందుకే తాము ఇదే విషయాన్ని చాటిచెబుతూ ధైర్యంగా ఓట్లు అడుగుతున్నట్టు చెప్పారు. టీడీపీ నాయకుల తప్పుడు హామీలను నమ్మి మోసపోరాదని విజ్ఞప్తి చేశారు.

**గోవిందనగరంలో జెడ్పీ చైర్మన్ ప్రచారం**

మండలంలోని గోవిందనగర్, పి. కొత్తూరులో సోమవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**వి.కోట పంచాయతీలో సర్పంచ్ లక్ష్మి..**

పట్టణంలోని ఈశ్వర్ నగర్, పోలీస్‌స్టేషన్ వీధి, వేణుగోపాల వీధి, పలమనేరురోడ్డులో మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి , వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు దంపతులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏగౌస్, మండల కన్వీనర్ బాల గురునాథ్, వైస్ ఎంపీపీ తమీమ్, ఆంజనేయులు, చలపతి, కృష్ణమూర్తి, నాయకులు నరేంద్ర, కుమార్ రాజా, కిషోర్,బాబు, పంచాయతీ నాయకులు, మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

# వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం..

• జోరుగా ఎన్నికల ప్రచారం

బైరెడ్డిపల్లె: పలమనేరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ, చిత్తూరు ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్పలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. మండలంలోని గొల్లచీమనపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లో రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె కిష్టమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప కరపత్ర ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. దేశంలోని ఏ సీఎం కూడా అమలు చేయనన్ని సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెంచారని, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమాన్ని అందజేశారని, దీనిని గుర్తెరిగి మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నారాయణప్ప, రూప, సర్పంచులు ఝాన్సీలక్ష్మి, రమణారెడ్డి, దేవేంద్రరెడ్డి, బాలక్రిష్ణగౌడు, రాజప్ప, వెంకటేష్, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు వినాయకం, నాగరాజు, రవీంద్రమ్మ, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, వైఎస్సార్ సీపీ నేతలు నాగభూషణంరెడ్డి, కిశోర్, శంకర్‌రెడ్డి, జయకుమార్, తబ్రాజ్, ఫైజుల్లా, చంద్రశేఖర్, వేణుగోపాల్, రెడ్డెప్పగౌడు పాల్గొన్నారు.

**కొలమాసనపల్లెలో..**

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీ కల్లాడు గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్పలకు రెండు ఓట్లు వేయాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో యూత్ నాయకులు రామచంద్రారెడ్డి, వైస్ సర్పంచ్ పీఎస్ రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

**గంగవరంలో...**

గంగవరం: ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడలను మరోసారి గెలిపించాలని కోరుతూ సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగవరం: పసుపత్తూరులో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు





గాజీపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు, పలమనేరు : కల్లాడులో..

## క్లుప్తంగా

### నేడు మొగిలిలో వైఎస్సార్‌సీపీ ప్రచారం

**బంగారుపాళెం:** వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం మొగిలి, జయంతి పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు మొగిలి, సాయంత్రం 5 గంటలకు జయంతి పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

### ఐరన్ మాత్రలు వేసుకోవాలి



మహిళకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

**తవణంపల్లె:** గర్భిణులు ఐరన్ మాత్రలు విధిగా వేసుకోవాలని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. సోమవారం దిగువ మోదపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వినయ్‌కుమార్ 45 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీహరి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీ పావని, డీఈఓ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు సౌందర్య, నాగభూషణ పాల్గొన్నారు.

### నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్

**పూతలపట్టు:** పింఛన్ లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో మే నెల పింఛన్ నగదు జమ అవుతుందని ఎంపీడీఓ ప్రసన్నకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. పూతలపట్టు మండలంలో 8,441 మంది పింఛన్ లబ్ధిదారులుండగా అందులో 5,038 మందికి బ్యాంకులో ఖాతాలుండగా వారికి పింఛన్ నగదు నేరుగా ఖాతాల్లో జమవుతుందని తెలిపారు. మిగిలిన 3,053 మందికి ఖాతాలు లేనందున సచివాలయాల సిబ్బంది వారికి మాత్రం ఇంటికి వెళ్లి అందజేస్తారని తెలిపారు.

**బ్యాంకు ఖాతాల్లో పింఛన్**

**సదుం:** ఆధార్‌తో అనుసంధానమైన పింఛన్ లబ్ధిదారుల ఖాతాల్లో ఆ మొత్తం మే 1న జమ కానున్నట్టు ఎంపీడీఓ రాజశేఖర్‌బాబు తెలిపారు. బ్యాంకు ఖాతాలు లేని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దే పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సచివాలయాల చుట్టూ లబ్ధిదారులు తిరగాల్సిన పనిలేదని, ఇంటి వద్ద పింఛన్లు అందజేసే వారి వివరాలు లబ్ధిదారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.

### వడదెబ్బపై అవగాహన

**యాదమరి(బంగారుపాళెం):** ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త వహించాలని యాదమరి సీహెచ్‌ఓ లక్ష్మీనారాయణ సూచించారు. సోమవారం యాదమరి ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఉదయం 10 గంటలకు పైన ఎవరూ ఎండలో తిరగరాదని హెచ్చరించారు. సాయంత్రం 4 గంటల తరువాత బయటకు వెళ్లాలన్నారు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలకు రుమాలు, టోపీ వాడాలన్నారు. వడదెబ్బ బారిన పడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీపతి పాల్గొన్నారు.

### పోటీలో 12 మంది అభ్యర్థులు

- ఆర్వో చిన్నయ్య

**పూతలపట్టు:** పూతలపట్టు నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసిన అభ్యర్థుల్లో 12 మంది మాత్రమే పోటీపడుతున్నట్లు ఆర్వో చిన్నయ్య తెలిపారు. మంగళవారం 12 మంది అభ్యర్థుల్లో ఎవ్వరూ ఉపసంహరించుకోలేదని, వారు మాత్రమే పోటీలో ఉన్నట్లు పేర్కొన్నారు. పోటీలో వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున డాక్టర్ సునీల్ కుమార్, టీడీపీ మురళీమోహన్, సమాజ్‌వాదీ పార్టీ పురుషోత్తం, జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంఎస్ బాబు, బీసీపీ నాగేశ్వర, అఖిలభారత జనసంఘ్ విశ్వనాథ సాయిమోహన్, విడుదలై చిరుతంగల్ కచ్చి పార్టీ సంతోష్, అఖిల భారత మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ నవీన్‌కుమార్, భారత చైతన్య యువజన పార్టీ హరిప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులుగా విజయభాస్కర్, ప్రవీణ్‌కుమార్ ఉన్నట్లు ఆయన తెలిపారు.

### బంగారుపాళెంలో బాలకృష్ణ రోడ్‌షో



**బంగారుపాళెం:** మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ టీడీపీకి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. బాబు విజనరీ నాయకుడని పేర్కొన్నారు. బాలయ్య ఏమి మాట్లాడుతున్నాడో అర్థంకాక ప్రజలకు విసుగుపుట్టడంతో అక్కడ నుంచి జారుకున్నారు. బాలకృష్ణ పర్యటన సందర్భంగా సాయంత్రం 3 గంటల నుంచి పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. టౌన్‌లోకి బస్‌లు రాకుండా బైపాస్ రోడ్డుపై వాహనాలు మళ్లించడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

# చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయండి
- పుంగనూరు అభివృద్ధిని అడ్డుకున్న చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి
- కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించండి
- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి



మంత్రి పెద్దిరెడ్డికి హారతి ఇస్తున్న మహిళలు, చిత్రంలో శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి

**పుంగనూరు:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల పాదయాత్రలో ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక నెరవేర్చిన హామీలు..చేసిన అభివృద్ధిని చూసి ప్రజలంతా వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డితో కలిసి ఆయన పట్టణంలోని చింతలవీధి, కట్టకిందపాళెం, రాములవారివీధి, ప్యాలెస్ కాంపౌండ్, కుమ్మరవీధి, బజారువీధి ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో మంత్రి పెద్దిరెడ్డికి మహిళలు నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి అభివాదం చేసి కరపత్రాలు అందజేసి ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మే 13న జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్లుగా పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిని చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి అడ్డుకున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్ల రూపాయలు విడుదల చేయడంతో పుంగనూరును అన్నివిధాలా అభివృద్ధి చేశామన్నారు. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేస్తే మతోన్మాదం చెలరేగిపోతుందన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సోదరభావంతో జీవిస్తున్నారని, వీటికి విఘాతం కలగకుండా ఉండేందుకు కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు. ఎన్నికలలో ప్రజలను మోసగించేందుకు ఆచరణ సాధ్యం కాని మేనిఫెస్టోలతో వచ్చి ఓట్లు అడిగే వారికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం 'మోసాల బాబును నమ్మొద్దు...అబద్ధాల మేనిఫెస్టో మన కొద్దు' అనే కరపత్రాలను విడుదల చేశారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి , జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లలిత, కౌన్సిలర్లు రెడ్డెమ్మ, కాళిదాసు, జేపీ యాదవ్, కిజర్‌ఖాన్, రేష్మా, సాజిదాబేగం, భారతి, పద్మావతమ్మ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.





కూలీలకు కరపత్రాలు ఇచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, అభివాదం చేస్తూ..

## ప్రచారానికి ఎనర్జీ

**వేడి వేడి వంకాయ్ బజ్జీ**
**ఊరించే మిరపకాయ్ బజ్జీ**
**సగ్గుబియ్యం స్పెషల్ బజ్జీ**
**ఉద్దివడ..నిప్పట్లు..గుర్రప్పశెట్టి మసాల్ వడ..**
**ఇవన్నీ టేస్టే..ప్రచారానికి ఊపే..!**



పుంగనూరు ఎన్నికల ప్రచారంలో పిండి వంటల దుకాణదారుడు గుర్రప్పశెట్టికి నమస్కరిస్తూ ఓట్లు అడుగుతున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి దంపతులు

అనే లెవెల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వీటన్నింటినీ ఓ పట్టు పట్టి, మరింత జోరుగా ప్రచారం చేశారు. సోమవారం సాయంత్రం ప్యాలెస్ రోడ్డులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. దారిలో తోపుడు బండి మీద బజ్జీలు, మసాల బొరుగులు మొదలైనవి విక్రయించే గుర్రప్పశెట్టికి అనీషారెడ్డి కరపత్రం ఇచ్చారు. మంత్రి, ఆయన తనయుడు మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంతలో పెద్దిరెడ్డి కూడా నవ్వుతూ గుర్రప్పశెట్టికి నమస్కరించి పలకరించారు. ఆయన కుటుంబం పొందుతున్న ప్రభుత్వ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అప్పటికే వేడివేడిగా వడలు, బజ్జీలు, బోండాలు చేసి ఉండడంతో గుర్రప్పా..మావాళ్లకు ఏమేమిస్తావో ఇవ్వు..వీళ్లంతా ఇంకా జోరుగా ప్రచారం చేయాలబ్బా.. అనేసరికి గుర్రప్ప సంబరపడిపోయె. అంతే.. క్షణాల్లో ఆ ట్రేలలో ఉండేవాటిని ఖాళీ చేసేశారు. రెట్టించిన ఎనర్జీతో మళ్లీ ప్రచారానికి బయల్దేరారు. ఆ బజ్జీలకు ఎంతైందో గుర్రప్పశెట్టికి మంత్రి చెల్లించారు. మంత్రి రావడంతో జోరుగా వ్యాపారం సాగిందని గుర్రప్పశెట్టి ఖుషీ అయ్యాడు.

–పుంగనూరు

# ఫ్యాన్‌కు ఓటు వేసి గెలిపించండి



కరపత్రం అందజేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్

- మీ చల్లని దీవెనలను అందించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్



పార్టీ కండువాను కప్పుతున్న సునీల్‌కుమార్

**పూతలపట్టు:** 'మీ చల్లని దీవెనలు అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని, అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం వేపనపల్లి పంచాయతీలో బూసిపల్లి, వేపనపల్లి, తేనేపల్లి పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న మరోసారి అధికారంలోకి వస్తే సంక్షేమ పాలన, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. ప్రజలే జగన్, జగనే ప్రజలు అన్నట్టుగా ఈ ఐదేళ్లు సాగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలన్నారు. కూటమితో వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతల మాయమాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, నేతలు జగదీశ్వర్ రెడ్డి, రాజారత్నంరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథ రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, సర్పంచులు వసంతమ్మ, మణి, ప్రవీణ్, మాసిలామణి, ఎంపీటీసీలు యతీష్, సిద్ధారెడ్డి, తేనేపల్లి శ్రీనివాసుల రెడ్డి, అమర్నాథరెడ్డి, షణ్ముగం, నాగరాజ్, వైస్ సర్పంచులు బాబురెడ్డి, ఆనందయ్య పాల్గొన్నారు.

**నేడు పోలవరంలో ప్రచారం**

మంగళవారం పోలవరం పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రచారం ప్రారంభమవుతుందని తెలిపారు. మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

**పేదల పక్షపాతి జగన్**

**బంగారుపాళెం:** పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని చిల్లగుండ్లపల్లె పంచాయతీలో మండల నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలంతా మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులు మోహన్‌రెడ్డి, రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, సర్పంచ్ దీప, ఎంపీటీసీ హిందుశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుగుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



చిల్లగుండ్లపల్లెలో సునీల్‌కుమార్ ప్రచారం

## మే 20న గంగమ్మ జాతర

–పండుగ తేదీలను ఖరారు చేసిన పెద్దలు

**పలమనేరు:** పట్టణంలో ఏటా వచ్చే నెల 13న నిర్వహించే గంగమ్మ జాతర ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యాయం మే 20న నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు. ఆలయంలో సోమవారం పట్టణంలోని మేధావులు, కుల సంఘ నేతలు, వేదపండితులు, సీనియర్ సిటిజన్లతో సమావేశం నిర్వహించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. దీంతో మే 6న గంగమ్మచాటు, 20న గంగమ్మ శిరస్సు ఊరేగింపు, 21న అమ్మవారి నిజరూప దర్శనం, మే 22న అమ్మవారి జలధితో జాతర ముగుస్తుంది.



అలంకరణలో అమ్మవారు

### కోలాహలం..రథోత్సవం

**శాంతిపురం:** మండలంలోని కెనమాకులపల్లెలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు రథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీదేవి, భూదేవి సమేతుడైన లక్ష్మీనారాయణుడు దర్శనమిచ్చారు. ఆగమ శాస్త్రబద్ధంగా ఆలయంలో పూజల అనంతరం రథోత్సవం నిర్వహించారు. స్వామి వారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. గ్రామస్తులు భక్తులకు అన్నప్రసాదాలు, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్‌జే భరత్, ఆయన సతీమణి దుర్గస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

### వైభవంగా పుష్పపల్లకీ సేవ

**గుడుపల్లె:** ఒంటిపల్లె సమీపంలోని ప్రసన్న రాళ్ల గంగమాంబ ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం పుష్పపల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పుష్పాలతో పల్లకిని అలంకరించి, అమ్మవారిని పట్టువస్త్రాలతో ముస్తాబు చేసి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి పుష్పపల్లకీలో విహరించారు.

## వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రచారం





బంగారుపాళెం: కల్లూరుపల్లెలో నేతల ప్రచారం, తవణంపల్లె: మెనగుండ్లపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు

**బంగారుపాళెం:** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు సోమవారం మండలంలోని కల్లూరుపల్లె, తంబుగానిపల్లె పంచాయతీల్లో ఇంటింటా ప్రచారం చేశారు. పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు హిదాయత్, సర్దార్, గోవిందస్వామి, కమలాపతిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, శైలేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డెప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**తవణంపల్లెలో..**

**తవణంపల్లె:** పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌ను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ఓటర్లను అభ్యర్థించారు. మైనగుండ్లపల్లె, తవణంపల్లె పంచాయతీలోని పలు గ్రామాల్లో నేతలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి కరపత్రాలను పంచారు. ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ గాంధీబాబు, నేతలు గాంధీబాబు, పరమేశ్వరరెడ్డి, కిషోర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, రవిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, సుకేష్‌రెడ్డి, సాయిరెడ్డి, తేజారెడ్డి పాల్గొన్నారు.

**ఐరాలలో..**

**ఐరాల:** మండలంలోని పాలకల పంచాయతీలో పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సాగర్‌రెడ్డి, టెరిన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రామచంద్ర, రాజేష్‌రెడ్డి, శేషాద్రి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ యువత ఐరాల పంచాయతీలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. విజయ్‌కుమార్‌రెడ్డి, రంగనాథం, మహేష్, భానుప్రకాష్, హపీష్‌రెడ్డి, యశ్వంత్, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఐరాల: పాలకలలో నేతల ప్రచారం



ఐరాల: వినాయకపురంలో యువత

# రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయండి







పుంగనూరులో ప్రచారం చేస్తున్న అమ్ము, పుంగనూరు: భీమగానిపల్లెలో భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్ ప్రచారం, మంగళంపేటలో నేతలు

**పుంగనూరు:** రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పలువురు ప్రచారం నిర్వహించారు. పట్టణంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి, ఉబేదుల్లా ఇంటింటా ప్రచారం చేశారు. రహమత్‌నగర్‌లో కౌన్సిలర్ సాజిదాబేగం ప్రచారం నిర్వహించారు. పట్టణంలో సోమవారం పీఆర్‌ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, శరణ్ ప్రచారం చేశారు. అదేవిధంగా భీమగానిపల్లె, చంద్రమాకులపల్లె గ్రామాల్లో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నేతలు సుబ్రమణ్యం, వెంకట్రమణ, మురళి, అమ్ముకుట్టి పాల్గొన్నారు.

**పులిచెర్లలో..**

**పులిచెర్ల(కల్లూరు):** వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం మంగళంపేట, రేణుమాకులపల్లె పంచాయతీల్లో ఆపార్టీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మురళీ బాషా, నేతలు మురళీధర్, రెడ్డీశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, మధు, గోపీనాథ్‌రెడ్డి, వెంకటేష్, రమణారెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

**సదుంలో...**

**సదుం:** 79 ఏ చింతమాకుల పల్లెలో మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో, చెరుకువారిపల్లె పంచాయతీ పరిధిలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్‌లు మల్లికార్జున నాయిని, ఐశ్వర్య, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, యూత్ కన్వీనర్ వినోద్, గురురెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, యాదవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

**రొంపిచెర్లలో..**

**రొంపిచెర్ల:** రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీకి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నేతలు రొంపిచెర్లలో, బొమ్మయ్యగారిపల్లె, పెద్దగొట్టిగల్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, నీలుఫర్, చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, విజయభాస్కర్‌రెడ్డి, సైపుల్లాఖాన్, ముజీబ్, యుగంధర్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, సిద్ధరామిరెడ్డి, మదనమోహన్‌రెడ్డి, ఎర్రంరెడ్డి, కరీముల్లా, నాగిశెట్టి రెడ్డెన్న, మల్లికార్జునరెడ్డి, చిన్న నాగరాజ, అలీంఖాన్, సిరాజ్‌పున్నీషా, లక్ష్మయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

**చౌడేపల్లెలో..**

**చౌడేపల్లె:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆపార్టీ నేతలు ఏ.కొత్తకోట పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్‌నారాయణ, సర్పంచ్ రిజ్వానా, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరత్న, షఫీ, సదాశివ పాల్గొన్నారు.







పులిచెర్ల(కల్లూరు): రేణుమాకులపల్లెలో ప్రచారం, 79ఎ చింతమాకులపల్లెలో పెద్దిరెడ్డి ఇందిరమ్మ.., చెరుకువారిపల్లెలో సోమశేఖర్‌రెడ్డి..







రొంపిచెర్లలో నేతల ప్రచారం, రొంపిచెర్ల: పెద్దగొట్టిగల్లులో ప్రచారం, చౌడేపల్లె: మంచినీళ్లపల్లెలో మిద్దింటి శంకర్‌నారాయణ ప్రచారం